
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 జనవరి 2024
5
తూర్పుగోదావరి



నర్సరీలో రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్

ప్రజాశక్తి-కడియం

డిజిపి రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అంజనా సిన్హా మంగళవారం శ్రీసత్యదేవా నర్సరీని సందర్శించారు. నర్సరీ రైతు పుల్లా ఆంజనేయులు ఆమెకు స్వాగతం పలికారు. అంజనా సిన్హా నర్సరీల అందాలను ప్రశంసించారు. మొక్కల గురించి పుల్లా వీరబాబును అడిగి తెలుసుకున్నారు. కొన్ని రకాల మొక్కలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా అంజనా సిన్హా రైతులతో మాట్లాడుతూ రోడ్డు సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మొక్కల రవాణా జరుగుతున్నందున్న రోడ్ల మెరుగుదల గురించి నితిన్ గడ్కరీతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉన్నతాధికారులను సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రూరల్ వైసిపిలో రూలర్ ఎవరో..


- మంత్రి వేణు రాకతో చందన తెరమరుగు
- వైసిపి కార్యక్రమాలకు దూరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ దారెటు అనే ప్రశ్న కేడర్‌లో తలెత్తుతోంది. గత మూడేళ్లుగా వైసిపి రూరల్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలను నిర్వర్తించిన చందన నాగేశ్వర్ గత కొన్ని రోజులుగా తటస్థంగా ఉన్నారు. ఈ పరిస్థితికి పార్టీ అధినేత నిర్ణయమే కారణమని తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఎంఎల్‌లకు స్థానచలనాలకు తెరలేపింది. ఈ నేపథ్యంలోనే రామచంద్రాపురం ఎంఎల్‌ఎ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు రూరల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పింది. డిసెంబరు మొదటి వారం నుంచే సంకేతాలు ఇచ్చి నెలాఖరు నాటికి పూర్తి స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతున్న చందన నాగేశ్వర్‌కు భంగపాటు తప్పలేదు. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా వైసిపి విజయఢంకా మోగించినప్పటికీ రాజమండ్రి అసెంబ్లీ, రూరల్ నియోజక వర్గాల్లో ఎదురుగాలి తప్పలేదు. వైసిపి అభ్యర్థి ఆకుల వీర్రాజుపై సుమారు 11 వేల ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి గెలుపొందారు. ఈ నేపథ్యంలో రూరల్ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏగా పోటీ చేసేందుకు చందన ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ మేరకు గడపగడపకూ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ పర్యటించారు. గోదావరి వరదల సమయంలో సేవా కార్యక్రమాలు సైతం చేపట్టారు. అయితే వైసిపి అధిష్టానం అంచనాలను పూర్తిగా తలకిందులు చేసింది. తొలుత ఎంపీ భరత్ రామ్ శిబిరంలో ఉన్న చందన నాగేశ్వర్ కొంతకాలానికే అదేపార్టీలో మరో వర్గమైన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజాకు దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలోనే భరత్‌కు దూరమైనట్లు తెలుస్తోంది. మరోవైపు జక్కంపూడి రాజా నుంచి కూడా ఎటువంటి భరోసా లేకపోవటంతో తటస్థంగా మిగిలిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు మంత్రి వేణుగోపాల కృష్ణ గుడ్ మార్నింగ్ పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత రెండ్రోజులుగా నియోజకవర్గంలో పర్యటనలను ప్రారంభించారు. మరో 3 నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆ పార్టీలో సమన్వయలోపం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మరోవైపు జనవరి ఒకటో తేదీన మాజీ ఎంఎల్‌ఎ చందన రమేష్‌తో పాటు మాజీ ఎంపి హర్షకుమార్‌ను కలిసిన విషయం విదితమే. ఈ కలయిక యాథృచ్ఛికమే అని చెప్పనప్పటికీ కేడరల్‌లో అ నే క సందేహాలు వ్యక్తమవుతున్నాయి.







కడియంలో కాక రేపుతున్న వేణు

కడియం : జిల్లాలో తెలుగుదేశానికి కంచుకోటగా ఉన్న పూర్వపు కడియం నియోజకవర్గం (ప్రస్తుత రాజమహేంద్రవరం రూరల్)లో పట్టు కోసం వైసిపి తీవ్రంగా శ్రమిస్తోంది. గత రెండు పర్యాయాలు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన వివాదరహితుడు, మదుస్వభావి ఆకుల వీర్రాజును అభ్యర్థిగా నిలిపినప్పటికీ ఓటమి తప్ప లేదు. దీంతో వైసిపి అధిష్టానం సుదీర్ఘంగా ఆలోచించి ఎంపీ భరత్ సూచన మేరకు మాజీ ఎంఎల్‌ఎ తనయుడు, నియోజకవర్గంలో బలమైన బిసి వర్గానికి చెందిన చందన నాగేశ్వర్‌ను రూరల్ కో ఆర్డినేట్ గా నియమించింది. గత మూడు సంవత్సరాలుగా కో ఆర్డినేటర్‌గా ఉన్న చందన నియోజకవర్గంలో ఏమాత్రం పట్టు సాధించలేకపోయారని అంటున్నారు. నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమం చేపట్టినా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి మమ అనిపించేవారని, ఆయన ప్రవర్తన, వ్యవహారశైలి ఆయా గ్రామాల్లో కరుడుగట్టిన వైసిపి కార్యకర్తలతో పాటు, చిన్నా చితకా నాయకులకు సైతం మింగుడు పడలేదని అంటున్నారు. ఇదే ఆయనకు శాపంగా మారిందనడం అతిశయోక్తి కాదు. దీంతో ప్రత్యామ్నాయం కోసం అధిష్టానం అనేక తర్జనభర్జనల నడుమ మంత్రి చెల్లబోయిన వేణును రూరల్ కో ఆర్డినేటర్‌గా నియమించింది. ఆయన వచ్చీ రావడంతోనే అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నారు. దీంతో అధికారుల్లో చలనం వచ్చింది. మరోపక్క గ్రామ గ్రామానా ఉన్న కరుడుగట్టిన కార్యకర్తలకు ఫోన్లు, నాయకులకు రాయబారాలతో పాటు స్వయంగా తానే వారి, వారి ఇళ్లకువెళ్లి కలుస్తూ మంత్రి తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ... అందరికీ దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ ఎవరైనా వారిపై అలక బూనడం, వారిని ఎన్నికల్లో ఓడించడం పనిగా పెట్టుకున్నారనే అపవాదు మూటగట్టుకున్నారు కడియం మండలానికి చెందిన కొందరు వైసిపి నాయకులు. వీరు వేణును వదులుతారా.. వేణు వీరిని వదిలించుకుంటారా.. లేక వారిని గాడిలో పెడతారా.. అనేది రాబోవు రోజుల్లో వేచి చూడాలి అంటున్నారు ప్రజలు.



డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న హౌసింగ్ చైర్మన్ షర్మిళ రెడ్డి

డ్వాక్రా మహిళలకు రూ.11.7 కోట్ల ఆసరా జమ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

అనంతపురం జిల్లా ఉరవకొండలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల చేయగా స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిళ రెడ్డి, జెసి తేజ్ భరత్, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం కింద గత నాలుగు విడతలలో కలిపి ఇప్పటి వరకు జిల్లాలో 32,560 సంఘాల్లో 3,18,930 మంది సభ్యులకు రూ.11.07 కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకుని వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎఎన్‌వి.మూర్తి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కలబత్తుల సుజాత, సెక్రటరీ తుర్రం సత్యవతి పాల్గొన్నారు.

సమస్య ఏదైనా పరిష్కరిస్తా : ఎంపీ భరత్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా దానిని పరిష్కరించే బాధ్యత తనదేనని ఎంపీ మార్గాని భరత్ రామ్ హామీ ఇచ్చారు. మంగళవారం నగరంలోని 41వ వార్డు కోటిలింగాల పేటలో టిడిపి, తదితర పార్టీలకు చెందిన సుమారు 400 మంది ఎంపీ భరత్ సమక్షంలో వైసిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటిలింగాలపేట డాక్టర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకూ జరగలేదన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా జగనన్న పాలన కొనసాగుతోందన్నారు. రాజమండ్రి నగరంలో సిఎం జగనన్న సహకారంతో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించమని కోరారు. 41వ వార్డు ఎస్‌సి పేటలో సుమారు రూ.2 కోట్లతో సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. పేపర్ మిల్లు సిఎస్ఆర్ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతోందని, రానున్న రోజుల్లో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి 24 గంటలూ మంచినీటి సరఫరా అందేటట్టు చేస్తానని చెప్పారు. వార్డులో ప్రధాన సమస్యగా ఉన్న లంక భూముల సమస్యను పరిష్కరిస్తానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. తొలుత కోటిలింగాల పేట జంక్షన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నక్కా నగేష్, అజ్జరపు వాసు, కట్టం రజినీకాంత్, పీత రామకృష్ణ, అరిగెల బాబు, ఎన్.వి శ్రీనివాస్, బిల్డర్ చిన్న, ఉల్లూరి రాజు, రేగుల నాని, ఎన్.సత్యనారాయణ, చిత్రకళ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

25న హోమ్ మంత్రి వనిత భారీ ర్యాలీ

ప్రజాశక్తి-గోపాలపురం


యర్నగూడెం క్యాంపు కార్యాలయం నుంచి ద్వారకాతిరుమల వరకూ గురువారం చేపట్టిన భారీ ర్యాలీని విజయవంతం చేయాలని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ముందుకు వెళతామని ఆమె అన్నారు. దీనిలో భాగంగా గోపాలపురం నియోజకవర్గంలో ఈ నెల 25న నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం, నియోజవర్గ నాయకుల పరిచయ వేదిక, విస్తతస్థాయి సమావేశాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గురువారం ఉదయం 9:00 గంటలకు దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామం చేరుకుని, 9:30 గంటలకు యర్నగూడెంలో నూతన క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఉదయం 10 గంటలకు క్యాంపు ఆఫీస్ నుండి ద్వారకా తిరుమల వరకు ర్యాలీ నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు ద్వారకా తిరుమల కాపు కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న లేఅవుట్ వద్ద వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సమక్షంలో పరిచయ కార్యక్రమంతో పాటు విస్తత స్థాయి సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

క్వారీ గోతులు పూడ్చకపోతే ఉద్యమం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

క్వారీ ఏరియాలో ప్రమాదకరంగా ఉన్న గోతులను వెంటనే పూడ్చకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదకరంగా మారిన ఈ గోతుల్లో పడి ఎంతోమంది పిల్లలు, పెద్దలు ప్రాణాలు కోల్పోయారని, నిన్నగాక మొన్న ఒకవ్యక్తి చనిపోయాడని ఆవేదన చెందారు. ఈ అంశంపై తాను 2012లో హైకోర్టులో కేసు వేశానని, గోతులు పూడ్చాలని కోర్టు అనేక ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. అయినా అధికారుల నిర్లక్ష్యం, క్వారీ యజమానులు పట్టనట్లు వ్యవహరించడంవల్ల అనేక ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నా యన్నారు. కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికార యంత్రాంగం సమస్యను గాలికొదిలేసిందని కొండబాబు ధ్వజమెత్తారు. వంద అడుగులకు పైగా గోతుల్లో నీరు నిలిచి ఉండడంవల్ల పక్కనే ఉన్న సింహాచలనగర్ ఊరు పరిస్థితి లూజ్ సాయిల్‌తో ప్రమాదభరితంగా మారిందని చెప్పారు. అక్కడ సుమారు వెయ్యి కుటుంబాలు ప్రమాదం అంచున ఉన్నాయన్నారు. లూజ్ సాయిల్‌తో ఇప్పటికే కొన్ని నివాస గృహాలు కుంగుతున్నాయని తెలిపారు. తాను గతేడాది ఒక రాత్రంతా ఆ నీటిలో ఉండి ఉద్యమం చేసినప్పుడు సమస్యను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు నమ్మించి మోసం చేశారని విమర్శించారు.

కార్టూ'నిజం'



ఇక్కడ కూడా అమ్మ భాషకు ప్రాణ ప్రతిష్ట చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది సార్..!!



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కడియం

స్థానిక జెడ్‌పి పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వజ్రాయుధమని, మీ ఓటు హక్కును వినియోగించి సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని, ఓటును- అమ్ముకోవద్దని, యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు సుజాత మాట్లాడుతూ ఈ నెల 25న ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎంఇఒలు లజపతిరాయ్, నాగేశ్వరరావు, హెచ్‌ఎం సత్యనారాయణ, గొల్లపల్లి సత్యనారాయణ, సువర్ణవేణి, ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎ వెంకట్రావును కలిసిన వైసిపి నాయకులు

నేతలతో ఎంఎల్‌ఎ తలారి సమావేశం

ప్రజాశక్తి-చాగల్లు

వైసిపి కొవ్వూరు నియోజవర్గ సమన్వయకర్త, గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పలువురు పార్టీ నేతలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చాగల్లు శ్రీకృష్ణరాయ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు ఎస్.రాజీవ్ కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పలువురు నాయకులతో గ్రామాల వారీగా అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరాస్వామి, సర్పంచులు ఉన్నమట్ల మనశ్శాంతి, ముప్పిడి మహాలక్ష్ముడు, మట్టా వెంకట్రావు, ఎంపిటిసి సర్దార్ బాషా, జుట్టా కొండలరావు, ఆత్కూరి దొరయ్య, సుంకర రాయుడు, గారపాటి శ్రీనివాస్, సింహాద్రి మాస్టర్, మేక రాజు తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సుంకర వీరబాబు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం సంజీవ నగర్ ఎంపిపి స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ట్యాబ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిసి నాయకులు తోలేటి రామ్‌ప్రసాద్, వార్డ్ మెంబర్ వీర చంద్రం, బిజ్జి రాజు, మచ్చా మోహన్, మురళి, స్కూల్ హెచ్‌ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

గోకవరంలో ఆటో డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో మంగళవారం ఆటో డ్రైవర్లు నిరసన ప్రదర్శన చేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందనే వదంతులతో ఆటో డ్రైవర్లు ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆటో డ్రైవర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.

అంగన్‌వాడీల విజయోత్సాహం

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం 42 రోజులుగా సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెను సోమవారం రాత్రి ప్రభుత్వంతో చర్చల అనంతరం విరమిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో విజయవాడ నుంచి తిరిగి జిల్లాకు వచ్చిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులకు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో అంగన్‌వాడీలు నాయకులను పూలమాలలు వేసి, హరతులతో ఘన స్వాగతం పలికారు. దీంతో రైల్వే స్టేషన్ అంగన్వాడీల నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీరాణి మాట్లాడారు. 42 రోజులుగా మొక్కవోని దీక్షతో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పోరాడారని, ప్రభుత్వం అధికారులు ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎన్ని నిర్బంధాలు పెట్టిన అన్నిటినీ ఎదిరించి ఏకతాటిపై ఉండటం వల్లే ప్రభుత్వం సమస్యలు పరిష్కరించిందన్నారు. సోమవారం రాత్రి జరిగిన చర్చల్లో అంగన్‌వాడీల డిమాండ్స్ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంపై హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడీల పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల మద్దతు అమోఘమైనదని, వారి మద్దతు వల్లే అంగన్వాడీల ఉద్యమం మరింత బలపడిందని చెప్పారు. కార్మిక, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రాష్ట్ర ప్రజలు అంతా అంగన్వాడీల ఉద్యమ విజయం సాధించాలని కోరుకున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.శారద, జె.సునీత, మార్త, వై.సుజాత, రామలక్ష్మి, మరియమ్మ, సత్యనారాయణమ్మ, మున్ని, విశాలి, రాణి, స్రవంతి, విజయ, ప్రియాంక పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో నాయకులకు స్వాగతం పలుకుతున్న అంగన్‌వాడీలు



పెరవలిలో..

పెరవలి 43 రోజులపాటు లక్షా పదివేల మంది అంగన్వాడీ కార్యకర్తల సమ్మె విజయవంతం అవ్వడంతో రాష్ట్రంలో ఉద్యోగులు కార్మికులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అంగన్‌వాడీ ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు అన్నారు. మంగళవారం నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి అంగన్వాడీ వర్కర్స్, ఆయాలు పెరవలి ప్రాజెక్టు కార్యాలయం వద్ద విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 43 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై పోలీసులను అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమానుష దాడికి దిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్ధరాత్రి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న శిబిరంపై దాడి చేసి మహిళలని చూడకుండా దుశ్శాసన పర్వానికి తెరలేపిందన్నారు. సమ్మె సందర్భంగా అంగన్వాడీలపై పెట్టిన అన్ని కేసులూ రద్దు చేస్తామని,సమ్మె కాలానికి వేతనాలు చెల్లిస్తామని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు కె.లక్ష్మీకుమారి, కార్యదర్శి కె.కృష్ణకుమారి, కె.సూర్యకాంతం, విక్టోరియా, మాధవి, రంగనాయకమ్మ, మమత, ధనలక్ష్మి పాల్గొన్నారు.



గోపాలపురంలో..

గోపాలపురం అంగన్వాడీ వర్కర్ల హెల్పర్ల సమ్మె విజయోత్సవ సభ మంగళవారం గోపాలపురంలోని స్థానిక మండల కార్యాలయ ఆవరణలో టిపి.లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భగత్ మాట్లాడుతూ 42 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగనవాడి వర్కర్ల హెల్పర్లు అందరికీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు అడ్డంగాలు సష్టించిన సమరశీలంగా పోరాడి రాష్ట్ర కార్మిక వర్గ పోరాట చరిత్రలో అంగన్వాడి ఉద్యమం మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రాజెక్టు కార్యదర్శి ఎం.రామలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ నాయకులకు మధ్య శాంతియుతంగా చర్చలు జరిగాయని తెలిపారు. ప్రభుత్వం ఎంత దౌర్జన్యంగా వ్యవహరించినప్పటికీ పట్టు వదలకుండా అంగన్వాడీలు ఉద్యమంలో పాల్గొన్నారు తెలిపారు. సిడిఎఒ వైబిటి.సుందరి మాట్లాడుతూ గోపాలపురం ప్రాజెక్ట్ పరిధిలో నల్లజర్ల, గోపాలపురం దేవరపల్లి మండలాలకు సంబంధించి అంగన్వాడి వర్కర్లు 194,186 తిరిగి విధుల్లో చేరినట్టు చెప్పారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 'శ్రీమహతి' ప్రతిభ

ప్రజాశక్తి - సీతానగరం

ఇంటర్ నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో శ్రీ మహతి విద్యార్థులు రీజనల్, జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించారని కాటవరం శ్రీ మహతి హైస్కూల్ కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ఇంటర్నేషనల్ మేథ్స్ ఒలింపియాడ్ ప్రతిభా పరీక్షలో శ్రీ మహతి స్కూల్ విద్యార్థులు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులు మొత్తం రీజనల్, ఇంటర్‌నేషనల్ గోల్డ్ మెడల్స్ 62 సాధించారని అన్నారు. 38 మంది విద్యార్థులు లెవెల్-2కు ఎంపిక అయ్యారని, నలుగురు గిఫ్ట్, నగదు బహుమతులు పొందారని అన్నారు. డైరెక్టర్ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



బహుమతులు పొందిన విద్యార్థులు

నేరాలు ఘోరాలు


ఎసిబికి చిక్కిన అధికారులు

ఎసిబికి చిక్కిన ఇరిగేషన్ ఇఇ, జెఎ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రగతి భవన్లోని నీటిపారుదల శాఖకు చెందిన మురికి కాలువల విభాగం కార్యాలయంపై ఎసిబి అధికారులు మంగళవారం దాడులు చేశారు. డ్రయినేజీ డివిజన్ కార్యాలయంలో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన పలివెల త్రిమూర్తులుకు రావాల్సిన పింఛన్ల బకాయి నిమిత్తం డ్రయినేజీ డివిజన్ ఇఇ కొడాలి ఏడుకొండలు, జూనియర్ అసిస్టెంట్ కొల్లాటి స్వామీ రూ.16 వేలు డిమాండ్ చేశారు. దీంతో ఆయన ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే మంగళ వారం సంబంధిత అధికారులకు బాధితుడు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడి చేసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని రాజమహేంద్రవరం ఎసిబి కోర్టులో హాజరుపరుస్తామని డిఎస్పి శ్రీహరి రాజు మీడియాకు వెల్లడించారు. ఈ దాడుల్లో సిఐలు డి.వాసుకృష్ణ, వై.సతీష్, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గడ్డిమేటు దహనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని గోరింట గ్రామ శివారులోని నాని అనే రైతు పొలంలోని పశువుల శాల వద్ద ఉన్న పెద్ద గడ్డిమేటు మంగళవారం దహనం అయ్యింది. విద్యుత్ వైర్ల మధ్య షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే పెద్దాపురం ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిని అక్కడికి వెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ లక్ష వరకూ నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఆరు కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో 6 కేజీల గంజాయిని మోటార్ సైకిల్‌పై తరలిస్తుండగా సంబంధిత వ్యక్తిని అరెస్టు చేయడంతోపాటు, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ లక్ష్మణరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం గ్రామానికి చెందిన షేక్ బాబ్జి బాబా విశాఖపట్నం వైపు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న ట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ ఎన్.రామకృష్ణ సిబ్బంది తనిఖీలు చేపట్టిగా నిందుతుడిని అదుపులోకి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ముద్దాయి షేక్ బాబ్జి బాబాను కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

84 మద్యం బాటిల్స్ స్వాధీనం

ప్రజాశక్తి - కరప

మండలంలోని సావారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నుంచి 80 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యనారాయణ చుట్టూ ప్రక్కల గ్రామాలలో ఉన్న వైన్ షాపుల నుంచి మద్యం బాటిల్స్ కొనుగోలు చేసి బ్లాక్‌లో అమ్మకం చేసేందుకు తన ఇంటి వద్ద దాచిపెట్టినట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు అతని ఇంటిని తనిఖీ చేయడగా 84 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముద్దాయిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి చంద్రమాంపల్లిలో నాటిక పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చంద్రమాంపల్లి నేటి నుంచి 26వ తేదీ వరకూ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహ ఆర్ట్స్ అధ్యక్ష, కార్యదర్శులు గొందెసి రాజా, ఇంధన బ్రహ్మానందం తెలిపారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పోటీలను జడ్పి సిఇఒ రమణారెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్రారంభ సభలో డిఎస్‌పి పి.లతాకుమారి పాల్గొంటారన్నారు. మొదటి రోజు శ్రీకాకుళం జిల్లా బోరివంక శార్వాణి సాంస్కృతిక సంస్థ 'కొత్త పరిమళం', విశాఖ పట్నం తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత?' నాటికలు ప్రదర్శిస్తా రన్నారు. 25న గుంటూరు అభినవ ఆర్ట్స్ వారి 'ఇంద్రప్రస్థం', హైదరాబాద్ కళాంజలి ఆధ్వర్యంలో 'రైతేరాజు', సాయి రాఘవ మూవీ మేకర్స్ ఆధ్వర్యంలో 'కెరటాలు' అనే నాటికలు ప్రదర్శిస్తారని తెలిపారు. 26 న కరీంనగర్ చైతన్య కళాభారతి ఆధ్వర్యంలో 'స్వప్నం రాల్చిన అమృతం', హైదరాబాద్ మిత్రా క్రియేషన్స్ ఆధ్వర్యంలో 'లక్ష్మణ రేఖ దాటితే', పి రాయవరం సహృదయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నేరస్తులు నాటికలు ప్రదర్శిస్తారన్నారు.


ధవళేశ్వరంలో నేతాజీకి నివాళులర్పిస్తున్న వైసిపి నేతలు

ఘనంగా నేతాజీ సుభాష్ జయంతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్, తాళ్లపూడి

ధవళేశ్వరంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి వైసిపి నాయకులు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను, ముత్యాల పోసి కుమార్, గోలి దేవకుమార్, శ్రీరంగం బాలరాజు, రేగుళ్ల రాజు, మిరప రమేష్, సాదే సురేష్, మిరప మహేష్, బాషా, బుర్ర రాజు, శివ పాల్గొన్నారు. తాళ్లపూడి రాగోలపల్లి ఎంపిపి పాఠశాలలో హెచ్ఎం దున్నా దుర్గారావు ఆధ్వర్యాన నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

దేవరపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యాన గౌరీపట్నంలో ఐశ్వర్య సాయిబాబా కల్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్, సుమారుగా 50 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు రక్త దానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్, నాయకులు గన్నమని హరికృష్ణ, పెన్మత్స సుబ్బరాజు, కొఠారు ధ్రువకాంత్, యలమాటి శ్రీనివాసరావు, మెంటిమి అమరావతి, ఉప్పులూరి రాంబాబు, కంటిపూడి సుబ్బారావు, నూతంగి దొరబాబు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం స్థానిక దానవాయిపేట గానుగ వీధిలోనిసంజీవిని బ్లడ్ బ్యాంకులో 150 మంది మహిళలు రక్తదానం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్, మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి మాట్లాడారు. రక్తదానం ఎక్కువగా పురుషులు చేయడం చూస్తుంటామని, కానీ రాజమహేంద్రవరంలో అందుకు భిన్నంగా అధిక సంఖ్యలో మహిళలు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయుడి వలే లోకేష్ మంచి విజన్ ఉన్న నాయకుడని, తమ భవిష్యత్తు నాయకుడు ఆయనేనన్నారు. ఉప్పులూరి జానకి రామయ్య, ద్వారా పార్వతి సుందరి, మీసాల నాగమణి, గొర్రెల సత్యరమణి, కూరాకుల తులసి, కానేటి కృపామణి, సింహా నాగమణి, కోన సత్య, కర్ణం లక్ష్మీ నాయుడు, దంగేటి అన్నవరం, అప్సరి, తుల్లి పద్మ, మోతా నాగలక్ష్మి, బర్ల గిరిజ, దొంగ నాగమణి, కె.శ్యామల పాల్గొన్నారు. 37వ డివిజన్‌లో ఉర్లంకల లోకేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ జరిగింది. వీరభద్రపురంలోని కస్తూరిభా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

కడియంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ కార్యాలయం వద్ద వేడుకల్లో రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కేకు కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు వెలుగుబంటి నాని, మార్గాని సత్యనారాయణ, చెల్లిబోయిన శ్రీనివాస్, పితాని శివరామకృష్ణ, ప్రత్తిపాటి రామారావు చౌదరి, బోడపాటి గోపి, వాసంశెట్టి నాగబాబు, జల్ది కృపారావు, వరగోగుల వెంకటేశ్వరరావు, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, గుత్తుల కృష్ణ, మర్రెడ్డి రమేష్, వరగోగుల సత్యనారాయణ, ముత్తాబత్తుల విజయ పాల్గొన్నారు.


రాజమహేంద్రవరంలో రక్తదానం చేస్తున్న టిడిపి మహిళా నాయకులు

గోకవరం టిడిపి మండల అధ్యక్షుడు మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టినట్టు మంత్రి వేణుగోపాలకృష్ణ, పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తెలిపారు. మంగళవారం రూరల్ నియోజకవర్గం 16వ వార్డు, ఆదర్శనగర్, బాలాజీపేటలో వారు పర్యటించారు. ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజల మధ్యనే ఉండడం ద్వారా వారి సమస్యలు తెలుస్తాయని వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సాంఘిక సంస్కర్తలైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతీరావు పూలే వంటి వారిని ఆదర్శంగా తీసుకుని నేడు సిఎం వైఎస్.జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, వైసిపి నాయకులు గొందేశి శ్రీనివాసులు రెడ్డి, మింది నాగేంద్ర, కొప్పినీడి ప్రసాద్ బాబు, ముద్దాల అను, నాగేంద్ర, గోపి, ప్రకాష్, చీఉరమిల్లి చిన్న, సత్య ప్రియ, బిల్డర్ చిన్న, పడమట కామరాజు, నాగమణి, రొంపిచర్ల రమేష్, ఇమామ్ బాబ్జి, కల్లి అప్పలరెడ్డి, జువ్వల నాగిరెడ్డి, దోనిపాటి రాజేష్ పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించాలి : ఎంఎల్ఎ తలారి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రజలు రాష్ట్రంలో సువర్ణ యుగాన్ని చూడాలనుకుంటే మరోసారి వైసిపికు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ఆయన మంగళవారం తాళ్లపూడి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తాళ్లపూడిలోనే సరస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వెంకట్రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గంలో తాను, గోపాలపురం నియోజకవర్గంలో తానేటి వనిత పోటీ చేస్తున్నామని, ప్రజలంతా రెండు నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని నాయకులను కార్యకర్తలను కలుసుకునేందుకు మండలాల వారీగా పర్యటిస్తున్నట్టు చెప్పారు. త్వరలో గ్రామాల వారీగా కూడా పర్యటిస్తానని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయన నియమించిన అభ్యర్థులను గెలిపించి పార్టీ విజయానికి కషి చేయాలని కోరారు. ఎన్నికలకు ఇంకా 10 వారాలు మాత్రమే సమయం ఉందని తెలిపారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ మాట్లాడుతూ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడా విజయరాజు, సిద్ధంశెట్టి కృష్ణ, పలు గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకట్రావు


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కృష్ణునిపాలెం ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ సర్పంచ్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ తాము చదివేటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి సదుపాయాలు ఉండేవి కాదని, ప్రస్తుత విద్యార్థులు చాలా అదృష్టవంతులని చెప్పారు. జగనన్న ప్రభుత్వంలో చక్కటి విద్యభ్యాసంతోపాటు, ట్యాబ్‌లు కూడా అందిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, నాడు-నేడుకార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ స్కూల్స్ రూపురేఖలను పూర్తిగా మార్చేశారన్నారు. కార్పొరేట్ స్కూల్ కంటే గొప్పగా విద్యా వసతులు ప్రభుత్వ స్కూళ్లలో కల్పించిన ఘనత ఒక జగనన్నకే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రౌతు జోగేశ్వరరావు, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ అంబటి ప్రసన్నకుమార్, సచివాలయం కన్వీనర్ సేరు శివ, అంబటి బాపిరాజు, బాతు బాపిరాజు, మండిగ గంగయ్య, విద్య కమిటీ చైర్మన్, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వీరాస్వామి

అభివృద్ధికి అధికారులు సహకరించాలి

ప్రజాశక్తి-చాగల్లు

మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎంపిపి మట్టా వీరాస్వామి కోరారు. మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా గురించి ఎపిఎం ఎన్.మంగాయమ్మ మాట్లాడుతూ రుణమాఫీ గురించి వివరించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి హౌసింగ్ ఎఇ వెంకటరమణ వివరించారు. ఆర్‌డబ్ల్యుఎస్ జెసి సుజిన్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా నీటి సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. పిఆర్ ఎఇ పి.రవీంద్ర, ఎంఇఒ వి.ఖాదర్ బాబు మాట్లాడారు. నాడు-నేడు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు మండలంలో అభివద్ధి గూర్చి వివరించినట్టు ఎంపిడిఒ పాతూరి నిర్మల కుమారి తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


మహిళలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు

చివటంలో గడపగడపకూ వైసిపి..

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒకటవ వార్డులో విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నవరత్నాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయాలు, కులమతాలు చూడటం లేదని, క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకునేలా నాయకులు, అధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చివటం పిఎసిఎస్ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, గంటిన వెంకన్న, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

జేగురుపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడు సచివాలయం వన్ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం డాక్టర్ ఎన్.నాగసాయి మౌర్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 512 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. 98 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు ఎం.మనిజ్యోత్స్న, రౌతు పార్థసారధి, ఆర్ శ్రావణి, వి.గౌతమ్, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై.సతీష్ చంద్ర స్టాలిన్, పంచాయతీ కార్యదర్శి బి.శిరీష పాల్గొన్నారు.


స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-దేవరపల్లి

కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని యాదవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ షేక్ ముస్తఫా విద్యార్థులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విజయకేతనం పేరుతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం విద్యార్థులకు అందజేశారు. చాగల్లులో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ షేక్ ముస్తఫా, హెచ్ఎం శేషగిరి రావు పాల్గొన్నారు.